

7లో..

## పశ్చిమలో పాగా.. రావు పద్మ ధీమా

సుపరిపాలనే లక్ష్యం

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మాటలు నమ్మొద్దు

భూ కబ్జాదారులకు ఓటుతో బుద్ధి చెప్పాలి


# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 133 బుధవారం | 22 నవంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5




8లో

## గర్జించిన పద్మశాలీలు

### ఐక్యతను చాటారు..

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేశారు

వినయ్‌కి అండగా ఉంటామంటూ తీర్మానం

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పద్మశాలీలు గర్జించారు. హంటర్ రోడ్డులోని విష్ణుప్రియ గార్డెన్స్‌లో బుధవారం జరిగిన ఆత్మీయ సమావేశంలో ఐక్యతను ప్రదర్శించారు. కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ ఆచార్యుడు గడ్డం భాస్కర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పద్మశాలీలంతా సంఘటితమయ్యారు. డిసెంబర్ 30న జరిగే శాసన సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్‌కు మూకుమ్మడిగా ఓట్లు వేయాలని తీర్మానించారు. - వరంగల్ వాయిస్, హనుమకొండ



# మీకు అండగా ఉంటా..



వివరాలు 2లో..

### మీ కష్టాల్లో పాలుపంచుకుంటా

మార్పుకోసం నా ప్రయత్నం

బీసీ సీఎంను చూడాలనుకుంటున్నా

జనసేన అధినేత పవన్ కళ్యాణ్

మీకు అండగా ఉంటా.. మీ కష్టాల్లో పాలుపంచుకుంటానని జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రకటించారు. తెలంగాణలో బీజేపీతోపాటు జనసేన పార్టీ సేవలు అవసరం అనిపిస్తోందన్నారు. భారతీయ జనతా పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజక వర్గాల పరిధిలోని హంటర్ రోడ్డులో నిర్వహించిన సకల జనుల విజయ సంకల్ప సభకు పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతున్నంత సేపు అభిమానులు జేజేలు పలికారు. 1200మంది బలిదానాలతో సిద్ధించిన తెలంగాణలో అవినీతి రాజ్యమేలుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ల రాజ్యం నడుస్తోందన్నారు. మార్పుకోసమే నా ప్రయత్నం అంటూ ప్రకటించారు. అందుకు అండగా జనసేన నిలుస్తుందన్నారు. - వరంగల్ వాయిస్, వరంగల్



8లో

## సురేఖ గెలుపు.. అభివృద్ధికి మలుపు

మాజీ కార్పొరేటర్ శామంతుల ఉషశ్రీనివాస్

శివనగర్‌లో ఇంటింటి ప్రచారం



2లో

## నిస్వార్థం, నిజాయితీతో పని చేశా

నా గెలుపులో జర్నలిస్టుల సహాయ సహకారాలు మరువలేనివి

మీట్ ది ప్రెస్‌లో దాస్యం వినయ్ భాస్కర్



# మీకు అండగా ఉంటా..

**మీ కష్టాల్లో పాలుపంచుకుంటా**
**మార్పుకోసం నా ప్రయత్నం**
**బీసీ సీఎంను చూడాలనుకుంటున్నా**
**జనసేన అధినేత పవన్ కళ్యాణ్**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఆంధ్ర నాకు జన్మనిస్తే తెలంగాణ పునర్జన్మ నిచ్చిందని జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రకటించారు. బీజేపీకి మద్దతుగా బుధవారం హంటర్ రోడ్డులో నిర్వహించిన వరంగల్ సకల జనుల విజయ సంకల్ప సంభకు పవన్ కళ్యాన్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. 1200మంది బలిదానాలతో ఏర్పడిన తెలంగాణ నీతి, నిజాయితీతో కూడిన పాలన సాగుతుందని భావించానన్నారు. కాని ఇక్కడ కమీషన్ల రాజ్యం ఏలుతోందని విమర్శించారు. ఇక్కడ బీజేపీతోపాటు జనసేన పార్టీ సేవలు అవసరం అనిపిస్తోందన్నారు. తెలంగాణ అమరుల సాక్షిగా జనసేన ఉద్యమిస్తుందని, వారి స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. అవినీతి రహిత తెలంగాణను కోరుకుంటున్నానన్నారు. మార్పు కోసం జనసేన కృషి చేస్తుందన్నారు. ఇక నుంచి మీ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని ప్రకటించారు. మార్పు కోసమే తన ప్రయత్నం తప్ప పదవులకోసం కాదన్నారు. తెలంగాణలో కనీసం తాగు నీరు లేని తండాలను గతంలో నేను గుర్తించాన్నారు. అదిలాబాద్ జిల్లాలోని ఓ తండాలో గతంలో బోరు బావి వేయించానన్నారు.



## తూర్పు, పశ్చిమలో బీజేపీదే విజయం..

వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో బీజేపీ అభ్యర్థులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రావు పద్మను ఖచ్చితంగా గెలిపించుకుంటామని పవన్ కళ్యాన్ ప్రకటించారు. వారికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తామన్నారు. గద్దర్ తో కలిసి సామాజిక తెలంగాణ సాధించాలనుకున్నామన్నారు. మా ఆశయం నెరవేరే క్షణం త్వరలో సాకారం కాబోతుందన్నారు. తెలంగాణ నా గుండె చప్పుడని ఆ మాట వింటే చాలు నా రోమాలు నిలుచుంటాయన్నారు. అందుకే జనసేన పార్టీని తెలంగాణ కేంద్రంగా ప్రారంభించానన్నారు. రౌడీలను, ఫ్యాక్షనిస్టులను ఎదుర్కొంటున్న తను తెలంగాణ కోసం ఎంతకైనా తెగిస్తాంటూ వెల్లడించారు.

## బీసీ సీఎం నా కల..

బీసీ ముఖ్యమంత్రి కావాలన్నది నా కల అని పవన్ కళ్యాన్ ప్రకటించారు. మా అన్నయ్య, నేను 2009 నుంచి బీసీ సీఎం లక్ష్యంగా పోరాడుతున్నామన్నారు. బీసీ బిడ్డను సీఎంగా చూడాలని బీజేపీ కోరుతున్న అజెండాలో నేను కూడా ఒక్కడినన్నారు. మోడి తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి అంటూ హామి ఇచ్చారన్నారు. బీజేపి అధికారంలోకి రాగానే ఓరుగల్లు భద్రకాళి వారికి మొక్కులు తీర్చుకుంటానన్నారు. ఇప్పటికే ముప్పై ఒక్క మంది ఓబీసీలను కేంద్ర మంత్రులుగా నియమించిన ఘనత బీజేపీకే దక్కిందన్నారు. నా అభిమాన నాయకుడు మోడీ దేశాన్ని ఆర్థిక శక్తిగా తీర్చిద్దిద్దేందుకు కృషి చేస్తున్నారని ప్రకటించారు.



# నిస్వార్థం, నిజాయితీతో పని చేశా

**నా గెలుపులో జర్నలిస్టుల సహాయ సహకారాలు మరువలేనివి**
**మీట్‌ది ప్రెస్‌లో దాస్యం వినయ్ భాస్కర్**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గత 30 సంవత్సరాల నుంచి రాజకీయ జీవితంలో ఉన్నానని, అంచెలంచెలుగా ఎదిగి ఈ స్థాయికి వచ్చానని వరంగల్ పశ్చిమ బీఆర్ ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఇప్పటి వరకు నిస్వార్థం, నిజాయితీ, నిబద్దతోనే పని చేశానని, అనేక అభివృద్ధి, సంక్షేమ పనులను పూర్తి చేశానని ప్రకటించారు. నా గెలుపులో జర్నలిస్టుల సహాయ, సహకారాలు కూడా మరువలేనివన్నారు. బుధవారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గంలోని బీద, బడుగు, బలహీన వర్గాల పేదవాళ్లకు విద్యలో ప్రాముఖ్యతనివ్వడం, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారి ఇంట్లో ఉన్నటువంటి శుభ కార్యక్రమాలకు కూడా చేయూతనివ్వడం, పేదవాళ్లు, ఆటో కార్మికులు, వీధి కార్మికులు, చిరు వ్యాపారులు, సంఘటిత అసంఘటిత కార్మికులకు ఇన్సూరెన్స్ చేయించడం, పిల్లల చదువుకు ఆదుకోవడం, డివిజన్ ప్రజా సమస్యలను అధికారుల సమక్షంలో పరిష్కరించి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయడం ఈ ఐదు ప్రాథమిక సూత్రాలతో ముందుకు సాగుతున్నానన్నారు. అంతే కాకుండా వారం రోజులపాటు శు క్రవారం ప్రజలతో ముఖాముఖి, శనివారం చిరు వ్యాపారులు, ఆటో ములఖాత్, ఆదివారం అపార్ట్మెంట్ దర్శన్, మంగళవారం కార్యకర్తల కోసం, వారి సమస్యలను పరిష్కరించడం, వాక్ అండ్ టాక్, ఈ విధంగా అనేక సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నాకు మద్దతు తెలుపుతున్నాయన్నారు. అదే విధంగా కార్యకర్తలు ప్రచారంలో లబ్ధిదారులు సైతం మీ వెంట ఉన్నామంటూ చెప్పడంతో భారీ మెజారిటీతో గెలుస్తామనే ధీమా కనిపిస్తుందన్నారు. ఉద్యమకారులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ చాలామంది ఉద్యమకారులకు ఆర్థికంగా చేయూతనిచ్చానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదాయ్య, కోశాధికారి బొల్లా అమర్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, టీయూడబ్ల్యూజే (143) జిల్లా అధ్యక్షుడు మస్కాపురి సుధాకర్, టీయూడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొక్క దయాసాగర్ తో పాటు పలువరు జర్నలిస్టులు పాల్గొన్నారు.




# రక్తదానం చేసిన జర్నలిస్ట్ కృష్ణ

**వరంగల్ వాయిస్, వరంగల్ :** రక్తదానం చేయడమంటే ఇతరుల ప్రాణాలను కాపాడటమేనని యువ జర్నలిస్టు లింగబత్తిని కృష్ణ అన్నారు. రక్తదానం చేయడంలో యువకులు ప్రధాన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. బుధవారం కృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న శారద అనే మహిళకు రక్తదానం చేశారు. ఆయనతో పాటు తోటి మిత్రులు అశోక్, రవి తేజ కూడా రక్తదానం చేశారు.

## కాంగ్రెస్, బీజేపీల కుట్రలను తిప్పి కొట్టాలి

### ఎమ్మెల్యే చల్లా సతీమణి జ్యోతి



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** పరకాల నియోజకవర్గంలోజరిగిన అభివృద్ధిని చూడండని, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిని గెలిపించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామంలో గడపగడపకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ రాకముందు పరకాల నియోజకవర్గంలో రోడ్లు ఎలా ఉండేవి ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలు గమనించాలన్నారు. పదేళ్లలో పరకాల రూపురేఖలు మార్చి గొప్పగా అభివృద్ధి చేశామన్నారు. బీఆర్ఎస్ పాలనలో పెద్ద మొత్తంలో నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరించే విధంగా అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. గ్రామాలలో తిరుగుతూ తెలంగాణ ప్రభుత్వంపై విష ప్రచారాలు చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులను నిలదీయాలన్నారు. వారు పరిపాలిస్తున్న రాష్ట్రాలలో ఏ ఏ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారో ప్రశ్నించాలన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోయి గోస పడోద్దన్నారు. అంతకు ముందు గ్రామంలోని శివాలయంలో, బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బలరాం, సదానందం, మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల విస్తృత ప్రచారం



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి:** మండలంలోని కొప్పూరులో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు హుస్నాబాద్ నియోజకవర్గ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ను గెలిపించాలని కొప్పూరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో గడపగడపకు వెళ్లి చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే సంక్షేమ పథకాలు, గ్యారంటీ కార్డులను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. తాళ్లపల్లి ప్రవీణ్, కోహెడ జనార్ధన్, తాళ్లపల్లి మల్లయ్య, సంగెం మొగిలి, మండ కరంచంద్, అరకాల కొంరయ్య, విలాసాగరం రాజు, మండ సమ్మయ్య, అరకాల శంకర్, పెద్ది బుచ్చిరెడ్డి, గట్టు ప్రభాకర్, సుంచు సతీష్, సుంచు శ్రీకాంత్, రేకుల ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చల్లా గెలుపునకు ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల కేంద్రంలో 33వ బూత్ పరిధిలో పరకాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గెలుపు కోసం బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ చల్లా ధర్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఊర రవీందర్ రావు, కన్వీనర్లు ఊర సతీష్ రావు, రవీందర్ రావు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి రావుల కిషన్, బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్ రావు, మల్లారెడ్డి, రామచందర్, దేవేందర్, రమేష్, అనిల్, మహేందర్ రావు, కళింగ రావు, విజయ్ కుమార్, కరీం, అఖిల్, వంశీ, సుమన్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే వారికి పట్టం కట్టండి



**వరంగల్ వాయిస్, పరకాల :** ఆదమరిచి కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మళ్లీ ఆకలి బతుకులేనని, పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని పరకాల బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆలోచించండి.. ఆగంకాకండి.. అధికార దాహంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలన్నారు. దమ్ముంటే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఇచ్చిన హామీలు నెరవేర్చి ఇక్కడికి రావాలన్నారు. 60ఏండ్లు అవకాశమిస్తే ఏమిచేయని కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఒక్కసారి అవకాశం ఇవ్వండని కల్లబొల్లి మాటలు చెప్తున్న వారిని తరిమికొట్టాలని కోరారు. డిసెంబర్ మూడు తర్వాత కాంగ్రెస్, బీజేపీల అడ్రస్ తెలంగాణలో గల్లంతవుతుంది. నియోజకవర్గంలో ఊర్ల పేర్లు తెలియని ప్యారాషుట్ నాయకులు వచ్చిండ్లు, వాళ్లు పరకాల ప్రజలకు ఏం చేశారని ఓట్లు అడుగుతున్నారో చెప్పాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గంలోని పరకాల పట్టణం 4, 16, 3, 17, 18, 19, 20 వార్డులలో చల్లా ధర్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ముసలమ్మకు అండగా నిలిచి పెద్ద కొడుకైన కేసీఆర్ ప్రవేశపెట్టిన అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశం గర్వించదగ్గ సంక్షేమ పథకాలని కొనియాడారు. దేశంలో ఏ సర్వే చేయించిన కేసీఆర్ సంక్షేమ పథకాలు, తెలంగాణ రాష్ట్ర పల్లెళ్లు, పట్టణాలు మొదటి స్థానంలో ఉంటున్నాయని అన్నారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా పనిచేస్తున్న బి.ఆర్.ఎస్.పార్టీకి ప్రజల మద్దతు ఉందని మూడో సారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. మొదటి ఈవీఎం బాక్స్ లో మూడోవ నెంబర్ మీద కారు గుర్తు నా యొక్క ఫోటో ఉంటుందని అది చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు ప్రయత్నించిన మహిళను కాపాడిన పోలీసులు




**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** వరంగల్ పోలీస్? కమిషనరేట్ పరిధిలోని హసన్ పర్తి మండల కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్న వివాహిత మహిళను స్థానిక పోలీసలు కానిస్టేబుల్ కాపాడారు. హసన్ పర్తి సీఐ తుమ్మ గోపి తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ నయీంనగర్ ప్రాంతానికి చెందిన ఓ వివాహ మహిళ ఆర్థిక ఇబ్బందుల కారణంగా భర్తతో గొడవపడి బుధవారం ఉదయం హసన్ పర్తి మండల కేంద్రంలోని పెద్ద చెరువు వద్దకు వచ్చింది. మహిళ అనుమానాస్పదంగా తిరుగుతున్న సమాచారం రావడంతో హసన్ పర్తి సీఐ తుమ్మ గోపి తక్షణమే స్పందించి విధులు నిర్వహిస్తున్న బ్లూకోర్టు కానిస్టేబుల్ రత్నాకర్ కు సమాచారం అందించాకరు. తక్షణమే వారు స్పందించి చెరువులో దూకేందుకు సిద్ధపడుతున్న సదరు వివాహిత మహిళను రక్షించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం మహిళకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి భర్తకు అప్పగించారు. మహిళను రక్షించిన పోలీస్ కానిస్టేబుల్ రత్నాకర్ తో పాటు తక్షణమే స్పందించిన హసన్ పర్తి ఇన్ స్పెక్టర్ గోపి, స్టేషన్ ఇంచార్జి హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

## వర్ధన్నపేటలో బీజేపీ ఎగురడం ఖాయం



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** అసెంబ్లీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండేటి శ్రీధర్ కడారి గూడెం, కట్ర్యాల గ్రామంలోని బూత్ నెంబర్ 224, 225, 226 ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామాల్లోని ప్రజలు తరలివచ్చి కొండేటి శ్రీధర్‌కు మద్దతు తెలిపి ఆయన గెలుపు కోసం పనిచేస్తామని, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కొండేటి శ్రీధర్ ను గెలిపిస్తామన్నారు. గతంలో కొండేటి ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు వారు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రజలు ఆయన్ని అభినందిస్తూ మరోసారి మిమ్ములను గెలిపించుకొని మీ సేవలను వినియోగించుకుంటామన్నారు. భారతీయ జనతా పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరేసే దిశగా ముందుకు సాగుతుందని కొండేటి శ్రీధర్ అన్నారు. అశేషంగా వచ్చిన ప్రజా స్పందన ద్వారా వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మల్లాడి తిరుపతి రెడ్డి, బన్న ప్రభాకర్, జడ సతీష్, తక్కలపల్లి శ్రీదేవి, గార్లపాటి మంజుల రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు పద్మ, జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి, పింగిలి సంపత్ రెడ్డి, మండల నాయకులు పింగళి రాజేందర్ రెడ్డి, చెంగల సురేష్, బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఒక్కసారి అవకాశం కల్పించండి

### బీఎస్పీ అభ్యర్థి చల్లా నారాయణరెడ్డి



**వరంగల్ వాయిస్, కాటారం:** ఒకరికొకరు దాడులు తప్ప.. ప్రజల శ్రేయస్సు అవసరం లేదా, ఇంకెప్పుడూ మంథని నియోజకవర్గం అభివృద్ధి జరిగేది.. దాడులు చేసే నాయకులు కావాలా.. దగ్గరుండి పనిచేసే సేవకులు కావాలా అని బీఎస్పీ అభ్యర్థి చల్లా నారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఓ ప్రకటనలో గత పాలకుల కాలంలో మంథని నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడింది, దాడుల్లో ముందుందని తీవ్ర స్థాయిలో ఆయన విమర్శించారు. మంథని నియోజకవర్గ బాగుపడాలంటే బహుజన సమాజ్ పార్టీ రావాలని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి అభివృద్ధి అంటే ఏంటో చూసి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇక్కడి నాయకులకు ఒకరిపై ఒకరు దాడి చేసుకునేందుకే సమయం లేదని, ఇంకా ప్రజల శ్రేయస్సు ఎప్పుడు పట్టించుకుంటారని ఆయన ఎద్దేవా చేశారు. పరిపాలనంటే దాడులు చేసుకునే తత్వం కాదని, పరిపాలన అంటే అందరిని కలుపుకుపోయే తత్వమని ఆయన సూచించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హయాంలో గురుకులాలు ఎలా అభివృద్ధి చెందాయో, బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ అలా అభివృద్ధి చెందడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మంథని నియోజక ప్రజల్ని అభివృద్ధిలో అంబరాన్ని ఎక్కిస్తానని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయంలో దాడులు విరుద్ధమని, నేతల కోసం ప్రజలు దాడులు చేసుకుంటే ప్రజలకే గాయాలు అవుతున్నాయి తప్ప నేతలకు ఎలాంటి బాధ లేదని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇప్పటికైనా ఇక్కడి ప్రజల ఆలోచించి, వచ్చే ఎన్నికల్లో ఏనుగు గుర్తుపై ఓటేసి, ఒక్కసారి అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

వరంగల్ వాయిస్ Evening Daily
బుధవారం 22, నవంబర్ 2023
www.warangalvoice.net

# హోం ఓటింగ్ పటిష్టంగా చేపడతాం

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఈనెల 23, 24 తేదీలలో హోమ్ ఓటింగ్ ను పటిష్టంగా చేపడతామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు. బుధవారం ఐడీఓసీలోని కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర ఎన్నికల కమిషన్ వీడియో కాన్ఫరెన్స్ ను ఢిల్లీ నుంచి ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ప్రధాన ఎన్నికల అధికారి నితీష్ కుమార్ వ్యాస్ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజుతో కలిసి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక వివరిస్తూ ఈనెల 23, 24 తేదీలలో హోం ఓటింగ్ ను నిర్వహిస్తున్నామని ఎటువంటి సమస్యలు రాకుండా పటిష్టంగా చేపడతామని తెలిపారు. జిల్లాలో 101 డోర్నకల్ నియోజకవర్గం, 102 మహబూబాబాద్ నియోజకవర్గాలు ఉన్నాయన్నారు. ఓటర్ సమాచార స్లిప్పులను 87శాతం పంపిణీ చేశామని తెలిపారు. అదేవిధంగా 7859 ఓటరు ఫొటో గుర్తింపు కార్డులు (ఎపిక్ )లను పంపిణీ చేస్తున్నామన్నారు. పోలింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి విధులు నిర్వహిస్తున్న పోలింగ్ అధికారుల నుంచి పోస్టల్ బ్యాలెట్ లను స్వీకరిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి నితీష్ కుమార్ వ్యాస్ మాట్లాడుతూ రిసెప్షన్ సెంటర్లు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు అన్ని సిద్ధం చేసుకోవాలన్నారు. బ్యాలెట్ ఓట్స్ టెండర్ ఓట్స్ ప్రింటింగ్ ను అడిగి తెలుసుకున్నారు. రాండమైజేషన్ పక్కాగా నిర్వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డేవిడ్, జడ్పీ సీఈవో రమాదేవి, ఎన్నికల నోడల్ అధికారులు నర్మదా రామారావు, సుబ్బారావు ఎన్నికల విభాగం తహసీల్దార్ పవన్ కుమార్, రంజిత్, ఈడీఎం, ఎన్ఐసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# హక్కుల సాధనకు సంఘటితంగా ఉద్యమించాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** అన్ని పార్టీల మేనిఫెస్టోలలో కనీస వేతన చట్టం అమలు చేస్తామని, నిబంధనలను పొందుపరచాలని, ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ ల్యాబ్స్ మెడికల్ షాపులలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల హక్కులను సాధించుకోవడం కోసం సంఘటితంగా ఉద్యమించాలని ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ ల్యాబ్స్ వర్కర్స్ యూనియన్ తొర్రూరు డివిజన్ అధ్యక్షుడు కొమ్మనబోయిన యాకయ్య పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కంఠాయపాలెం రోడ్డులో ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ ల్యాబ్స్ వర్కర్స్ తొర్రూరు మండల సమావేశం యూనియన్ సభ్యులు నజీర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో యాకయ్య మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటళ్ల ల్యాబ్ లు మెడికల్ షాపులలో చాలీచాలని వేతనాలతో బతుకులు వెళ్లదీస్తున్న కార్మికులకు కనీస వేతన చట్ట ప్రకారం వేతనాలు అందించే విధంగా అన్ని పార్టీల మేనిఫెస్టోలో నిబంధనలు పొందుపరచాలని అన్నారు. తమ హక్కులను సాధించుకోవడానికి తమ సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఉద్యమిస్తేనే హక్కుల సాధన సాధ్యపడుతుందన్నారు. ప్రైవేటు హాస్పిటల్స్ ల్యాబ్స్ మెడికల్ షాపులలో విధులు నిర్వహిస్తున్న వారికి ఎలాంటి ఇబ్బందులు జరిగిన ఇబ్బందులు కలిగిన వ్యక్తికి ప్రైవేట్ హాస్పిటల్స్ వర్కర్స్ యూనియన్ అండగా ఉంటుందని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న సమాచారం అందిస్తే సమస్య పరిష్కరించే వరకు వెనుకడుగు వేయకుండా ముందుకు సాగాలని కార్మికులను కోరారు. ఈ సమావేశంలో ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు పెద్ది అనిల్, జిలకర రవి, ప్రకాష్, విజయ్, సందీప్, పబ్బోజు శ్రీనివాస్, నితీష్, గణేష్, పూర్ణచందర్, రాము, మధు, ప్రవీణ్, సలీం, సాగర్, మరో 50మంది కార్మికులుపాల్గొన్నారు.

# కేసీఆర్ సభను విజయవంతం చేయాలి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** ఈనెల 24న భూపాలపల్లిలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం వారు మాట్లాడుతూ శాయంపేట మండల పరిధిలో గ్రామ స్థాయిలో వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఇంటింటికీ ప్రచారం చేస్తూ ప్రజలను బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించడంతో పాటు, సీఎం కేసీఆర్ సభకు రావాలని ఆహ్వానించారు. కేసీఆర్ సభ విజయవంతంలో ప్రతి ఒక్కరూ క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. మండల పరిధిలో అన్ని గ్రామాలు కలిపి సుమారు పదివేల మంది సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లత లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి నందం, టౌన్ ప్రెసిడెంట్ గాజె రాజేందర్, ఆరేపల్లి సర్పంచ్ దుంపల శ్రీలత మహేందర్, శాయంపేట ఉపసర్పంచ్ దైనంపెల్లి సుమన్, మండల సోషల్ మీడియా కన్వీనర్ మామిడి అశోక్, కొత్తగట్టు సింగారం గ్రామ పార్టీ అధ్యక్షుడు పెంబర్తి సాంబయ్య, తోట శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు మారపల్లి మోహన్, దైనంపల్లి సుమన్, కరణ్ బాబు, ఆకు రాజు, గంగుల కృష్ణారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ దైనంపల్లి సుమన్, రామ్మూర్తి, కూతటి రమేష్, తోట శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

## కాకతీయ ఆటో యూనియన్ పిలుపు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కాకతీయ ఆటో డ్రైవర్స్ యూనియన్ పిలుపునిచ్చింది. బుధవారం యూనియన్ బాధ్యులు, సభ్యులు పత్రికా ప్రకటన విడుదల చేశారు. దశాబ్దాలుగా తమను ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని, కానీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోలో తమ సమస్యలను చేర్చడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆటోడ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించడంతో తాము ఆ పార్టీకి రుణపడి ఉంటామన్నారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ముఖ్య సలహాదారు మొగుసాల దేవేందర్ రెడ్డి, అధ్యక్షుడు రాయికంటి రఘు, బి.లింగయ్య, సీహెచ్ రవి, ఎర్ర గట్టయ్య, మధు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కాళి ప్రసాద్‌ను మెజారిటీతో గెలిపించాలి



**వరంగల్ వాయిస్, నడికూడ :** పరకాల నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ రావు ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని రాయపర్తి గ్రామంలో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కాళీ ప్రసాద్ రావు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జి మూల తిరుపతిరెడ్డి, బూత్ అధ్యక్షులు అల్లం వజ్రం, మార్త శ్రీకాంత్ బీజేపీ నాయకులు చేనుమల్ల సాంబరెడ్డి, మోత్కూరు శంకరయ్య, మాచపోయిన అశోక్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని రాయపర్తి గ్రామంలో శ్రీ ఆంజనేయ, నడికూడలో రుద్రమదేవి మహిళా మహిళా సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏవో శ్రీనివాస్, ఏపీఎం రమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. మొదటి రకం వరి ధాన్యానికి రూ.2203, రెండవ రకానికి రూ.2183 చొప్పున ప్రభుత్వమే నేరుగా రైతుల ఖాతాలో వేస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం మార్కెట్లో ఏ పంటకు విలువ ఉందో తెలుసుకొని దానికి అనుగుణంగా పంటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ రాజు, వీవోఏ ప్రియాంక, భాగ్యలక్ష్మి, వనజ, అనసూయ, అనిత, నడికూడ రుద్రమదేవి మహిళా సమైక్య సంఘం సీసీ జన్ను కుమారస్వామి, స్రవంతి, సంధ్య, లక్ష్మి, కావ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వంగరి సాంబయ్య ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తనకు ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ కమ్యూనిస్టు ఆఫ్ ఇండియా భూపాలపల్లి నియోజకవర్గ అభ్యర్థి వంగరి సాంబయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలో అభ్యర్థి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తను బీసీ అభ్యర్థినని, బీరువా గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు



**వరంగల్ వాయిస్, పరకాల :** మండలంలోని కామారెడ్డిపల్లెలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ 10 కుటుంబాలు ఆ పార్టీనీ వీడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పౌరుని అస్తిత్వానికి ప్రతీక ఓటు

## డాక్టర్ అశోక్ పరికిపండ్ల




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పౌరుని అస్తిత్వానికి ప్రతీక ఓటు అని, ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, పార్లమెంటరీ ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఓటరు కాపలాదారుడేనని జాతీయ అవార్డు గ్రహీత, డాక్టర్ అశోక్ పరికిపండ్ల అన్నారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హనుమకొండ ఆదర్శ కాలనీలో జరిగిన ఓటరు చైతన్య కార్యక్రమంలో డాక్టర్ అశోక్ వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఓటు హక్కు సద్వినియోగం కాకపోతే ప్రజాస్వామ్యానికే ప్రమాదం పొంచి ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువైందని, ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వేణు, సీనియర్ సిటిజన్స్ జిల్లా నాయకులు తేరాల యుగంధర్, విశ్రాంత ఆచార్యులు దువా శేఖరయ్య, గాజుల సత్యరాజు, సుజాత, విద్యావతి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాయిని రాజేందర్ రెడ్డికి సంపూర్ణ మద్దతు

## అంబేద్కర్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బ రాము



**వరంగల్ వాయిస్, కాజీపేట :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి న్యాయని రాజేందర్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అంబేద్కర్ విద్యార్థి సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రాము తెలిపారు. బుధవారం కాజీపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దుబ్బ రాము మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డిని, ఈ నెల 30న జరిగే శాసన సభ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని విద్యార్థులకు, నాయకులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సభ్యులు ఇమ్రాన్, రిహాన్, ఆశిక్, మహమ్మద్ అక్రం, సత్తార్, మసూద్, వెంకట్, తాజ్, నిఖిత, ప్రవీణ్, వినోద్, రాజు, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కార్తీక మాసోత్సవ పూజలు



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలో ప్రసిద్ధ శ్రీ కుంకుమేశ్వర దేవస్థానంలో కార్తీక మాసోత్సవ పూర్వక వజ్రగధిత పాశుపత మహా రుద్ర యాగ సహిత ఆకాశ దీపోత్సవ మహా అన్నదాన మహెూత్సవాలు బ్రహ్మశ్రీ కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ ఆచార్యత్వమున అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. నిత్య అన్నదాన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం హుస్నాబాద్ కు చెందిన కూకట్ల నాగవైష్ణవి –కార్తీక్ దంపతులచే మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అల్పాహారాన్ని పులిమాటి సరిత –రమేష్ దంపతులు స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, వంశానుగత అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ, ఆలయ కార్యనిర్వాహణాధికారి వెంకటయ్య, భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మంథని బంద్ విజయవంతం



**వరంగల్ వాయిస్, కాటారం :** మంథని శాసనసభ నియోజకవర్గం మహా ముత్తారం మండలం మీనాజీపేట కిష్టాపూర్ లో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా జరిగిన గొడవలకు నిరసనగా బుధవారం మంథని నియోజకవర్గం బంద్ కు కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బంధు పిలుపు మేరకు కాటారం మండలంలో వ్యాపార, వాణిజ్య, వర్తక దుకాణాల సముదాయాలు, విద్యాసంస్థలు బంద్ పాటించాయి. అనంతరం గారెపల్లి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడారు. ప్రజాస్వామ్యయుతంగా జరుగుతున్న ఎన్నికలలో రౌడీయిజం, గుండాయిజంను బీఆర్ఎస్ పార్టీ ప్రోత్సహిస్తుందని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, పీసీసీ మహిళా కార్యదర్శి ఆంగోతు సుగుణ, డీసీసీ ఉపాధ్యక్షుడు గద్దే సమ్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, ప్రచార కమిటీ కన్వీనర్ కుంభం రమేష్ రెడ్డి, కోకన్వీనర్ నాయిని శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, ఎంపీటీసీ జాడి మహేశ్వరి, చీమల వెంకట స్వామి, రూపేష్, ఓబీసీ మండల అధ్యక్షుడు కొట్టే ప్రభాకర్ పలువురు సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# మతోన్మాదాన్ని వ్యతిరేకిద్దాం.. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఈ నెల 30న జరగబోవు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు ప్రజలను కోరారు. ఈ రోజు మధ్యాహ్నం 12గంటలకు తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు వరంగల్ రైల్వే స్టేషన్ సెంటర్ లో కరపత్రాలను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలు అధికారం కోసం అమలు కాని వాగ్దానాలు చేస్తున్నాయని వారు విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలపై నిర్బంధాలను ప్రయోగిస్తూ ఉపా లాంటి కేసులు పెట్టి ప్రజాసంఘాల నాయకులను వేధిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో స్వపరిపాలన అంటూ కుటుంబ పాలన, కుల పాలన కొనసాగుతుందన్నారు. ఆదివాసులు, నిరుద్యోగులు, రైతులు కష్టాలు అనుభవిస్తున్నారని, కేజీ టు పీజీ విద్య, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, దళిత బంధు అన్ని అటకెక్కించి నిత్యావసర నిత్యావసర సరుకులు ధరలు మాత్రం పెంచుతున్నారని వారు విమర్శించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రభుత్వ ఆస్తులను కారు చౌకగా అమ్ముతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫెడరల్ వ్యవస్థను ధ్వంసం చేయడంతో పాటు కుల వ్యవస్థను కాపాడే సనాతన ధర్మాన్ని అమలు చేస్తుందని వారు విమర్శించారు. బీజేపీ పదేళ్ల పాలన కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేసిందని తెలిపారు. కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో నాయకులు బి.రమాదేవి, జనగాం కుమారస్వామి, బాసిరెడ్డి కాంపల్లి, ప్రవీణ్, గద్దల సంజీవ, మైదం శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా



**వరంగల్ వాయిస్, పరకాల :** బీఆర్ఎస్ పార్టీపై, నాపై నమ్మకంతో పార్టీలో చేరిన వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కంటికి రెప్పలా కాపాడుకుంటామని పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన బీజేపీ వరంగల్ జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు గోదాసి రాజకుమార్ (చిన్న) ఆధ్వర్యంలో ధర్మారం, కీర్తినగర్, గరీబ్ నగర్, జాన్ పాక, పోతరాజుపల్లి గ్రామాలకు చెందిన వారి అనుచరులు 300మందితో మూకుమ్మడిగా ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ ఆయన సమక్షంలో బీఆర్ఎస్లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రజలకు మేలు జరగాలంటే బీఆర్ఎస్ను గెలిపించాలన్నారు. పాత, కొత్త నాయకులు అందరు కలిసి కట్టుగా పని చేసి బీఆర్ఎస్ను భారీ మెజార్టీతో వచ్చేలా కృషి చేయాలని కోరారు. గెలిపించాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని, మ్యానిఫెస్టోను పార్టీ శ్రేణులు ప్రజలకు వివరించాలని సూచించారు. పరకాలలో పోటీలో ఉన్నకాంగ్రెస్, బీజేపీల అభ్యర్థులు పరకాల ప్రజలకు ఏమి చేశారో చెప్పి ఓట్లు అడగలగాలన్నారు. ఆ రెండు పార్టీలు తెలంగాణకు తీవ్ర ద్రోహం చేశాయని విమర్శించారు. ఈ ఎన్నికల తర్వాత తెలంగాణ ద్రోహ పార్టీల అడ్రస్ గల్లంతవ్వడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్, వరంగల్ మార్కెట్ చైర్మన్ గోలి రాజయ్య, మాజీ జిల్లా కో అప్షన్ కొమ్ముల కిషోర్, మాజీ ఎంపీటీసీ పిట్టల రాజు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నాసం మల్లేశం, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బొల్లం రాజయ్య , గంగుల నాగరాజు, బొల్లం శ్రీధర్, ఓ.రాజు, మొట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

# రొటీన్ రాజకీయాలు అవసరం లేదు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎన్నికల ప్రచారం లో భాగంగా 11వ డివిజన్ కాపువాడ మచిలీబజార్ ఓల్డ్ రాయపురలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ టీడీపీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిలాపురం వేణుచారి బుధవారం డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు చారి మాట్లాడుతూ అధికారపక్షం, ప్రతిపక్షం ఎవరు గెలిచినా ప్రజలకు ఒరిగేది ఏమిలేదని, అంతా రొటీన్ రాజకీయం నడుస్తుందని ఓటర్లకు వివరిస్తూ అందుకే తనను గెలిపించుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏది ఏర్పడిన మన నియోజకవర్గాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో రుద్రారపు కోటిలింగం, శ్రీకాంత్, మనోజ్, శ్రవణ్, దార్ల సతీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన



**వరంగల్ వాయిస్, రేగొండ :** సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంటుందని డీఎస్పీ రాములు అన్నారు. బుధవారం రేగొండ మండలంలోని దుంపిల్లపల్లి, తిరుమలగిరి, భాగిర్థిపేట, కొత్తపల్లి బీ గ్రామాల్లో, కొత్తపల్లి గోరి మండలంలోని చిన్నకోడపాక, విజయ పల్లి, రాజక్క పల్లి, గోరుకొత్తపల్లి గ్రామాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఎస్ఐ ననిగంటి శ్రీకాంత్ రెడ్డితో కలిసి పరిశీలించారు. వసతుల కల్పనపై ఆరా తీశారు. ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ రోజు వివాదాలు తలెత్తితే తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. గతంలో ఘర్షణ పడటం, ఉద్రిక్తత చోటు చేసుకున్న పోలింగ్ కేంద్రాల వద్ద ఈసారి ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు అండగా దాస్యం వినయ్ భాస్కర్

## కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అన్ని వర్గాలకు అండగా ఉన్న నేత దాస్యం వినయ్ భాస్కర్ అని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. 60వ డివిజన్ లో టీచర్స్ కాలనీ, బ్యాంక్ కాలనీల్లో ఇంటింటి ప్రచారం ఆయన పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి దాస్యం వినయ్ భాస్కర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని పేదలు, కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు ఇలా అన్ని వర్గాలకు అండగా నిలిచిన నేత వినయ్ భాస్కర్ అని తెలిపారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేసిన నాయకుడని, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేసిన నిజమైన ప్రజాప్రతినిధి అని వివరించారు. నియోజకవర్గానికి రూ.5వేల కోట్ల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసిన ఘనత దాస్యం వినయ్ భాస్కర్ కే దక్కుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు రాజేశ్వర్ రావు, రాజిరెడ్డి, సుధీర్ రెడ్డి, కుమారస్వామి, రాజమౌళి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్టసభలలో బహుజనులకు ప్రాతినిధ్యం కావాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** న్యూ శాయంపేటలో గడ్డం నాగర్జున ముదిరాజ్ ఎన్నికల ప్రచార ప్రారంభంలో ఎంసీపీఐ(యూ)జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి పిలుపు నిచ్చారు. నూటికి 93శాతం ఉన్న బహుజన వర్గాలు చట్టసభలకు ప్రాతినిధ్యం వహించాలని ఎంసీపీఐ(యూ) హనుమకొండ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసా రెడ్డి అన్నారు. బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని న్యూ శాయంపేటలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బలపరిచిన ఎంసీపీఐ(యూ)అభ్యర్థి ఎన్ గడ్డం నాగార్జున ప్రచార కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎన్ రెడ్డి హంస రెడ్డి మాట్లాడుతూ రాజకీయ, ఆర్థిక, సామాజిక సమన్యాయ సాధన కోసం బహుజన ప్రజానీకానికి భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు ద్వారా చట్టసభలకు వెళ్లాలని అన్నారు. స్వాతంత్రం వచ్చి 75సంవత్సరాల అయినప్పటికీ దేశంలో రాష్ట్రంలో దొరల పాలన కొనసాగుతుందని మండిపడ్డారు. దోపిడి వర్గ పార్టీలు ప్రజలను ఇంకా మోసం చేస్తూ రాజకీయాలు చేస్తున్నాయని, అలాంటి రాజకీయాలను ప్రజలు ఈ సాధారణ ఎన్నికలలో తిరస్కరించాలని, బహుజనల రాజ్యాధికార లక్ష్యంగా ఏర్పడిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే ఎంసీపీఐ(యూ) పార్టీని ఆదరించి అభ్యర్థి గడ్డం నాగార్జున కెమెరా గుర్తుపై ఓటు వేసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిని సాధించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు గాయి రామ్ మోహన్, బానేష్ మల్లేష్, గడ్డం సుధారాణి , సదానందం కుమార్, సాయి, పాష రామ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ మెజార్టీతో గెలిపించాలి

## బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గ 19వ డివిజన్ లో కార్పొరేటర్ ఓని స్వర్ణ లత భాస్కర్ ఆధ్వర్యంలోకాశిబుగ్గ చౌరస్తా నుంచి వివేకానంద కాలనీ వరకు గడపగడప తిరుగుతూ ప్రచార రథంపై ప్రజలకు అభివాదం తెలుపుతూకారు గుర్తుకు ఓటు వేయాలని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లనువరంగల్ తూర్పు శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ కోరారు. కాశిబుగ్గలో వేముల నాగరాజు ఆధ్వర్యంలో వేద పండితులతో ఆశీర్వాదం చేసి గుమ్మడికాయతో జిష్టి తీసి ప్రచారం మొదలు పెట్టారు. కాశిబుగ్గలో గజమాలతో బాంబుల కుమార్ ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అదేవిధంగా వంగరి శ్రావణ్ కాశిబుగ్గ సెంటర్ లో పుదీనా గజమాలతో ఘనంగా సన్మానించారు. సాగర్ హోటల్ జంక్షన్ లో 19వ డివిజన్ యూత్ అధ్యక్షుడు సిలువేరు పవన్ క్రేన్ సహాయంతో భారీ గజమాలను ఎమ్మెల్యే కు వేయడం జరిగింది. చింత హరిజన వాడలో పద్మ గంగాధర్ ఆధ్వర్యంలో బంతిపూలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికి జయహో నరేందర్ అన్న అని నినాదాలు చేశారు. 19వ డివిజన్ లో కాంటెస్ట్ బీజేపీ కార్పొరేటర్ మంతెన విజయశ్రీ, మంతెన అమ్రేష్, మామిడాల శశిరేఖ బీఆర్ఎస్ పార్టలో చేరారు. రాజనాల శ్రీహరి, రాకేష్ రెడ్డి, గోరంట్ల మనోహర్, బోట్ల సదానందం, భయ్యా స్వామి, ఈటల ఉమా మహేందర్, డివిజన్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినయ్ భాస్కర్ జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, కాజీపేట :** కాజీపేట పట్టణం 47వ డివిజన్ లో బీఆర్ఎస్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి 147వ బూత్ కెప్టెన్ గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే గబ్బెట శ్రీనివాస్ ప్రార్థన చేస్తూ దాస్యం వినయ్ భాస్కర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అధిక మెజారిటీతో గెలవాలని దేవున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడుతూ మన పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ జన్మదినం ఈ ఎన్నికల్లో జరుపుకోవడం ఎంతో శుభ సూచికమని, వచ్చే జన్మదినం మంత్రిగా జరుపుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దువ్వ నరేష్, సోషల్ మీడియా కన్వీనర్ గబ్బెట కరుణ్, గాజుల విజయ్, కొంకటి శరత్, కాంపెల్లి లక్ష్మణ్, కాలేశ్వరం శ్రీకాంత్, కొండేటి సునంద్, రాబర్ట్, హబ్రీ, కొండేటి హేమంత్, ఎనగందుల మాలతి, కాలేశ్వరం రేణుక, నాయిని విజయ, కొండేటి మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సీనియర్ డీఈసీ నీతిష్ వ్యాస్ సూచించారు. బుధవారం ఢిల్లీ నుంచి సీనియర్ డీఈసీ నీతిష్ వ్యాస్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. సీనియర్ డీఈసీ నీతిష్ వ్యాస్ మాట్లాడుతూ నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీ సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ నివేదిక వివరాలను సమర్పించాలని అన్నారు. జిల్లాలో ఉన్న చివరి ఓటరు వరకు తప్పనిసరిగా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులకు తప్పనిసరిగా ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల జాబితా, అత్యవసర సేవల పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా వివరాలను అందజేయాలని అన్నారు. ఇంటి వద్ద నుంచి ఓటు సేకరణ వివరాలను ప్రతి రోజూ మీడియా ద్వారా తెలియజేయాలన్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి, ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, వారికి అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని పెద్దకొడపాక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ హర్షం రంజిత్ బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు అబ్బు ప్రకాశ్ రెడ్డి రంజిత్ కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కోకిల కిరణ్, అర్జున్, సంపత్, లడ్డు తదితరులు ఉన్నారు.

# సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**వరంగల్ వాయిస్, శివనగర్ :** నగరంలోని 35వ డివిజన్ పుప్పాల గుట్టలోని శ్రీ ముత్యాలమ్మ ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం చేపట్టి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్.శ్రీనివాస్, యాది మనోజ్, రఘు, అయ్యగారు వెంకటేశ్వర శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# డప్పు కొట్టి కాంగ్రెస్ ప్రచారం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని కాశిబుగ్గలో బుధవారం కాంగ్రెస్ నాయకుడు మోతిలాల్ నాయక్ డప్పు కొట్టి వరంగల్ కాంగ్రెస్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి కొండా సురేఖ గెలుపే లక్ష్యంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ అంబి సాంబరాజు, భాస్కర్, దుగ్యాల రాము, సుల్తానా సమ్మక్క, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు భోజనం పంపిణీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కూచన సునీల్ నేత ఆధ్వర్యంలో దాస్యం వినయ్ భాస్కర్ పుట్టినరోజు సందర్భంగా భద్రకాళి ఆలయం ముందు, వేయి స్తంభాల గుడి ప్రాంతంలో, వరంగల్ రైల్వే స్టేషన్ పరిధిలో 150మందికి పేద ప్రజలకు భోజనాన్ని పంచారు. వినయ్ భాస్కర్ కుటుంబ సభ్యులు అష్టైశ్వర్యాలతో, ఆరోగ్యంగా ఉండి పశ్చిమ నియోజకవర్గం ప్రజలు సంతోషంగా వినయ్ భాస్కర్ వెంట ఉండాలని భగవంతున్ని కోరుకోవడం జరిగిందని సునీల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ అధ్యక్షుడు పులి విక్రమ్ , మాజీ అధ్యక్షుడు సిద్ధంశెట్టి శ్రీనివాస్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆడెపు నాగేష్ నేత, కొత్త కొండ మహేష్, విక్రమ్, కూచన మధుమిత, మనస్విని తదితరులు పాల్గొన్నారు.





# పశ్చిమలో పాగా.. రావు పద్మ ధీమా

**సుపరిపాలనే లక్ష్యం**

**బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం**

**బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మాటలు నమ్మొద్దు**

**భూ కబ్జాదారులకు ఓటుతో బుద్ధి చెప్పాలి**

**వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదిస్తే మొదటిసారి అసెంబ్లీలో అడుగుపెడతానని బీజేపీ అభ్యర్థి రావు పద్మ అన్నారు. గత మూడున్నర దశాబ్దాలుగా తాను, తన భర్త రావు అమరేందర్ రెడ్డి ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వాములవుతున్నామన్నారు. ప్రజా ప్రతినిధి ముసుగులో కోట్లు దండుకున్న వారు కావాలో.. కష్టకాలంలో ప్రజల మధ్య తిరిగేవారు కావాలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మాయ మాటలు నమ్మి ఓటు వేస్తే మరో ఐదేళ్లు గోస పడ్తామన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు తెలంగాణ ప్రజలకు దక్కాలని డిమాండ్ చేశారు.**







(వరంగల్ వాయిస్, హనుమకొండ)

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి రావు పద్మ ప్రచారంలో దూసుకెళ్తున్నది. ప్రతి డివిజన్ లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. నియోజకవర్గం అభివృద్ధి చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామనే భరోసాను ప్రజలకు కల్పిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూనే.. వచ్చే ఐదు సంవత్సరాల కాలంలో తాము చేసే పనులను ప్రతి ఓటరుకు వివరిస్తున్నారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం అనే విషయాన్ని ఆమె స్పష్టం చేస్తున్నారు. ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యమని, ఈసారి బీజేపీని గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. హనుమకొండ ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానంటూ ముందుకెళ్తున్నారు. బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని, అలాగే పశ్చిమ లో కమలం పువ్వు గర్తుకు ఓటేసి తనను ఆశీర్వదించాలని రావు పద్మ వేడుకుంటున్నారు.

## కేసీఆర్ అహంకారం పోవాలే..!

ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల అహంకారం పోవాలని, పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేసే బీజేపీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని రావు పద్మ తెలిపారు. పట్టణాలు, గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందంటే.. అవి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధుల ద్వారానే అన్న విషయాన్ని మరువరాదన్నారు. కేంద్రం నిధులు ఇస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. సొమ్మొకడిది.. సోకొకడిది అన్నట్లుగా రాష్ట్రం వ్యవహరిస్తుందన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న పేద ప్రజల భూములను సిట్టింగ్ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ బలవంతంగా లాక్కుంటున్నారని ఇలాంటి వ్యక్తికి ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో నిరుద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపలేదని విమర్శించారు. ఉద్యమకారులకు నమ్మక ద్రోహం చేసి నట్టేట ముంచాడని, వారికి బీజేపీ సముచిత స్థానాన్ని, గౌరవాన్ని తప్పక కల్పిస్తుందన్నారు. కేసీఆర్ నియంతృత్వ పోకడలకు విసుగు చెందిన వారంతా ఈసారి బీజేపీ వైపు చూస్తున్నారని ఆమె తెలిపారు. పేదలకు మేలు జరగాలంటే బీజేపీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు.

## బీజేపీ గెలుపునకు కృషి చేయాలి..

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాషాయ జెండాను రెపరెపలాడించేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని రావు పద్మ కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నేతృత్వంలో ముందుకు సాగుతున్న బీజేపీ గెలుపు కోసం నాయకులు, పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అన్ని వర్గాల ప్రజలను మోసగించిన బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ తో ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదని, వారి మోసపూరిత మాటలను నమ్మొద్దన్నారు. ఈ రెండు పార్టీల అభ్యర్థులకు ఓటుతో తగిన సమాధానం చెప్పాలని రావు పద్మ కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండే తనను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో ముమ్మాటికి రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని ఆమె స్పష్టం చేశారు. గతంలో ఏ పార్టీ తీసుకోని నిర్ణయాన్ని బీజేపీ తీసుకుందని ఈసారి అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని స్వయాన దేశ ప్రధాని చెప్పడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె తెలిపారు.

## ప్రజలకు అండగా ఉంటా..

జీవితకాలం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజల ఆశీర్వాదంతో గెలిచి తీరుతానన్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో పెద్ద ఎత్తున కార్యకర్తలు, ప్రజలతో కలసి ఆమె ప్రచారం నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ భాస్కర్ పశ్చిమ నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారని, ఆయన నిర్లక్ష్యంతోనే అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. నియోజకవర్గంలో





స్మార్ట్ సిటీ, హృదయ్, అమృత్ పథకాల పనులు పూర్తికాక నూతన డ్రైనేజీ వ్యవస్థ అందుబాటులోకి రాలేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో కష్టించి పనిచేసిన తనకు బీజేపీ రెండోసారి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించిందని, ప్రజలు తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉంటానని రావు పద్మ హామీ ఇచ్చారు.

## ఆశీర్వదిస్తే.. అసెంబ్లీకి వెళ్తా..

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదిస్తే మొదటిసారి అసెంబ్లీలో అడుగుపెడతానని బీజేపీ అభ్యర్థి రావు పద్మ అన్నారు. గత మూడున్నర దశాబ్దాలుగా తాను, తన భర్త రావు అమరేందర్ రెడ్డి ప్రజల మధ్య ఉంటున్నామని, తమకు మొదటి నుంచి మంచి పేరు ఉందన్నారు. ప్రజా క్షేత్రంలో ఇప్పటివరకు ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడలేదన్నారు. ప్రజా ప్రతినిధి ముసుగులో కోట్లు దండుకున్న వారు కావాలో.. కష్టకాలంలో ప్రజల మధ్య తిరిగేవారు కావాలో  ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ వారి మాయ మాటలు నమ్మి ఓటు వేసి గోస పడొద్దన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు తెలంగాణ ప్రజలకు దక్కాలని అన్నారు. కేసీఆర్ కుటుంబం కబంధ హస్తాల్లో రాష్ట్రం  విలవిలలాడుతున్నదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ పాలన దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బీజేపీకే ఓటు అడిగే హక్కు ఉందని పేర్కొన్నారు. ఓట్ల కోసం వచ్చే మాయదారి పార్టీల నాయకులను ఏం చేశారని ప్రజలు నిలదీయాలన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించాలని రావు పద్మ కోరారు.





# గర్జించిన పద్మశాలీలు

**ఐక్యతను చాటారు..**
**ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేశారు**
**వినయ్‌కి అండగా ఉంటామంటూ తీర్మానం**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని విష్ణుప్రియ గార్డెన్స్ లో బుధవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పద్మశాలీలు ఐక్యతను చాటారు. వేలాదిగా తరలి వచ్చి పశ్చిమ బీఆర్ ఎస్ అభ్యర్థి వినయ్ భాస్కర్ కు అండగా ఉంటామంటూ ఏకగ్రీవంగా తమ ఆమోదాన్ని తెలిపారు. ప్రస్తుత ఎన్నికల్లో వినయ్ భాస్కర్ కు అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కుల బాంధవులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పశ్చిమ బీఆర్ ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి పారదర్శకంగా ప్రజలకు అందించారన్నారు. అభివృద్ధి మన కళ్ళముందు కనబడుతోందన్నారు. 2014లోనే పద్మశాలి ముద్దుబిడ్డ వేముల సత్యమూర్తిని బరిలోకి దించాలంటూ కేటీఆర్ స్వయంగా ఫోన్ చేసినా ఆయన ఎందుకో వెనుకడుగేశారన్నారు. పద్మశాలీలంటే సీఎం కేసీఆర్, కేటీఆర్ లకు ఎంతో అభిమానం ఉందన్నారు. విజన్ ఉన్న పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, దానితోపాటే నియోజకవర్గాలు కూడా అభివృద్ధి బాట పడతాయన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగంలో ముందంజలో ఉంచేందుకు కేసీఆర్ తపన పడుతున్నారని, ఆయనను ముచ్చటగా మూడో సారి ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఉందన్నారు. తన గెలుపుకోసం పద్మశాలీలతోపాటు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల వారు ఎంతో కృషి చేస్తున్నారని, వారందరికీ ధన్యవాదాలన్నారు. కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ అధ్యక్షతన జరిగిన పద్మశాలి ఆత్మీయ సమావేశంలో అఖిలభారత పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు ఈగ మల్లేశం, ప్రముఖ కాంట్రాక్టర్ వేముల సత్యమూర్తి, పద్మశాలి సంఘం ముఖ్య నేతలు వద్నాల నరేందర్, చందా మల్లయ్య, బచ్చు ఆనందం, కుసుమ లక్ష్మీనారాయణ, బత్తుల రమేష్, తవుటం విజేందర్, బింగి శ్రీనివాస్, రాజగోపాల్, గుడిమల్ల కృష్ణారావు, వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, మాజీ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, సీనియర్ జర్నలిస్టులు వల్లాల వెంకటరమణ, వేముల సదానందం, సామల సూర్యప్రకాష్ తదితరులతోపాటు వేలాదిమంది పద్మశాలీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాధ్యక్షత వహించిన గడ్డం భాస్కర్, ప్రముఖ కాంట్రాక్టర్ వేముల సత్యమూర్తిని పలువురు అభినందించారు.

### తీర్మానాలు...

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని పద్మశాలి కులస్తులంతా బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ కు మద్దతుగా నిలిచి ఆయన విజయానికి సహకరించాలని ఆత్మీయ సమావేశంలో తీర్మాణించారు. 57 సంవత్సరాలు నిండిన పద్మశాలి కులస్తులందరికీ ఆసరా పెన్షన్లు ఇవ్వాలని, హనుమకొండలో పద్మశాలి భవన్ నిర్మాణానికి వినయ్ భాస్కర్ కృషి చేయాలని కోరారు. పద్మశాలీలకు రాజకీయంగా అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.





### వినయ్ భాస్కర్ గెలుపు ఖాయం..

**– అఖిలభారత పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు ఈగ మల్లేశం**



గులాబీ తుఫాన్ బీభత్సానికి విపక్షాలు కొట్టుకుపోతాయని హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ చరిత్ర తిరగరాయడం ఖాయమని అఖిలభారత పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు టిఆర్ఎస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఈగ మల్లేశం ధీమా వ్యక్తం చేశారు. హనుమకొండ టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. హనుమకొండను అన్ని విధాల అభివృద్ధి చేసిన ఆయనను ఆశీర్వదించాలన్నారు. మునుపేన్నడుగులేని విధంగా ఈ నియోజకవర్గాన్ని వినయ్ భాస్కర్ గొప్పగా అభివృద్ధి చేశారన్నారు. మనకోసం, మన అభ్యున్నతి కోసం పాటుపడుతున్న వినయ్ భాస్కర్ కారు గుర్తుకు ఓటు వేసి ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ని ముఖ్యమంత్రి చేయాలని ఈగ మల్లేశం కోరారు.

### అభివృద్ధి ప్రధాత కేసీఆర్

**– మేయర్ గుండు సుధారాణి**



తెలంగాణను సాధించడంతోపాటు సాధించిన రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మహా నేత ముఖ్యమంత్రి కేసీఆర్ అని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శాసనసభ ఎన్నికల్లో దాస్యం వినయ్ భాస్కర్ ను ఆదరించి ఆశీర్వదిస్తే వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామన్నారు. పూర్వ హనుమకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ గెలుపుతోనే సాధ్యమవుతుందన్నారు. వినయ్ భాస్కర్ గెలుపు అభివృద్ధికి మలుపన్నారు. హనుమకొండ జిల్లా ఏర్పాటు అయినప్పటి నుంచి ఆయన ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో వినయ్ గెలుపు ఖాయమని పద్మశాలీలంతా ఆయనకు ఓటు వేసి గెలిపించాలని మేయర్ గుండు సుధారాణి కోరారు.

### ఐక్యతను చాటాలి..:

**– గడ్డం కేశవమూర్తి**



దేశవ్యాప్తంగా పద్మశాలీలు ఐక్యతను చాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి పిలుపునిచ్చారు. ఏ పనైనా ఒక్క అడుగుతోనే ప్రారంభం అవుతుందని గుర్తు చేశారు. ఇప్పుడు పద్మశాలీలు కూడా ఒక్కరొక్కరుగా తమ ఐక్యతను చాటేందుకు ముందుకు వస్తున్నారన్నారు. త్వరలోనే పద్మశాలీలు ఒక ప్రభంజనంలా తమ సత్తా చాటుతారన్నారు.

# సురేఖ గెలుపు.. అభివృద్ధికి మలుపు

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొండా సురేఖ గెలుపు అభివృద్ధికి మలుపని మాజీ కార్పొరేటర్ శామంతుల ఉషశ్రీనివాస్ అన్నారు. బుధవారం సురేఖ విజయాన్ని కాంక్షిస్తూ శివనగర్ లో ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెడుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ఆరు హామీలు అమలు చేసి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకన్న, మహిళా డివిజన్ అధ్యక్షురాలు విజయరాంచందర్, శామంతుల కిరణ్, అంకం సత్యం తదితరులు పాల్గొన్నారు.

### 34వ డివిజన్‌లో..

నగరంలోని 34 డివిజన్ అధ్యక్షుడు చిట్టిమల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొండ సురేఖ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి ఆరు గ్యారెంటీలను వివరించుకుంటూ సురేఖను అధిక మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు. చేతు గుర్తుకు ఓటు వేయాలంటూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ లారీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ ఎండి గోరెమియా, మిట్టపల్లి నాగేందర్, రచ్చ సైదులు, సుజాత, శ్రావణి, గణేష్, కృష్ణకుమారి, బాసెట్టి వెంకటేశ్వర్లు, శెట్టి రాజేష్, రంగరాజు, వినయ్ తోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### 40వ డివిజన్‌లో..

కొండా సురేఖ గెలుపు కోరుతూ నగరంలోని 40వ డివిజన్ లో జిల్లా కాంగ్రెస్ నాయకులు దాసి రాందేవ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న ఆరు గ్యారెంటీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బత్తిని వసుందర, బి.అఖిల్, బి.మనోహర్, నవీన్, చందు, ఎన్.సంధ్య, టి.వాసవి, సీహెచ్ మంజుల, పి.సమ్మక్క పాల్గొన్నారు.





EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com